రమ్యా రంగారెడ్డి
భారతి ఆర్ట్ క్రియేషన్స్
రాముడు రంగడు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పి.చంద్రశేఖరరెడ్డి
సంగీతం: చక్రవర్తి
టి. రఘునాథ రెడ్డి
టి. బుచ్చిరెడ్డి
తారకరామా

సాంకేతిక నిపుణులు :

మాటలు : రాజశ్రీ

పాటలు : ఆత్రేయ, డా॥ సి. నారాయణరెడ్డి

రాజశ్రీ, జాలాది

నేపథ్యం : పి. సుశీల, ఎస్. పి బాలసుబ్రహ్మణ్యం,

ఎల్. ఆర్. ఈశ్వరి, ఆనంద్

ఛాయాగ్రహణం : లక్ష్మణ్ గోరే

సంగీతం : చక్రవర్తి

ఎడిటింగ్ : నాయని మహేశ్వరరావు

కళ : మనోహన్ దత్

సాంగ్స్ అండ్ రీ రికార్డింగ్ : స్వామినాథన్, విజయాగార్డెన్స్

ఔట్‌డోర్ యూనిట్ : శారద ఎంటర్ ప్రైజెస్

లేబొరేటరీ : ప్రసాద్ కలర్ లేబొరేటరీస్, మద్రాస్

అసోసియేట్ డైరెక్టర్ : ముత్యాల సుబ్బయ్య

సమర్పణ :

తమ్మా రంగారెడ్డి

నిర్వహణ :

భీమవరపు బుచ్చిరెడ్డి

నిర్మాత :

తమ్మా రఘునాథరెడ్డి

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం :

పి. చంద్రశేఖరరెడ్డి, బి.ఏ.,

కథాసంగ్రహం

స్వార్థం వెర్రితలలు వేసినప్పుడు మానవుడు ఎటువంటి దారుణాలకయినా వెనుకాడడు.

శరీరాలు వేరయినా ప్రాణాలొకటిగా మెలిగిన గాఢమిత్రులు 'రాముడు-రంగడు' మంచివారి హృదయాల్లో చిరస్థాయిగా కాపురం చేస్తుంది. అయితే ఎటువంటి వారికయినా కొన్ని బలహీనతలు తప్పవు. 'రాముడు-రంగడు' తప్పతాగినా నీతి తప్పని గొప్పతనం మూర్తీభవించింది వారిలో.

ఆ గ్రామాన్నంతా జమీందారు తరువున మకుటంలేని మహా రాజుగా ఏలుతున్నాడు పుణ్యం తెలియని పుణ్యకోటి. అమాయకులైన గ్రామస్తులను కొల్లగొట్టటంలో అందెవేసినచెయ్యి పుణ్యకోటిది.

తను చేసే ప్రతి పాడుపనికి అడ్డుతగిలే 'రాముడు - రంగడు' అంటే పుణ్యకోటికి వళ్ళుమంట. వారిద్దరిమీద దెబ్బతీసే సమయం కోసం కాచుకున్నాడు.

ఇలావుండగా మెడిసిన్ పాసయిన డాక్టర్ జ్యోతి ఆ పల్లెలో ప్రాక్టీస్ పెట్టి పల్లీయుల జీవితాన్ని బాగుచెయ్యాలనే ఆదర్శంతో ఆ ఊళ్ళో అడుగు పెట్టింది.

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశం పుణ్యకోటికి దక్కింది. ఎత్తు వేశాడు. ఆ కుట్రలో అన్నెం పున్నెం తెలియని రంగడు తలమునకలుగా పడిపోయాడు. ఒకరక్తంగా మెలగిన 'రాముడు-రంగడు' ఒకరి రక్తం ఒకరు కళ్ళచూసేందుకు సిద్ధపడ్డారు.

పుణ్యకోటి కుతంత్రం బయటపడుతుందా? గ్రహణం పట్టిన 'రాముడు - రంగడి' మైత్రి మళ్ళీ పున్నమి వెన్నెల కాస్తుందా?? డాక్టర్ జ్యోతి ఆశయం నెరవేరుతుందా??? అడుగడుగునా హృదయాన్ని కదలించే కథాసంవిధానంతో, అత్యంతాలు నవరసభరితంగా సాగిన 'రాముడు-రంగడు' తరువాత కథ వెండితెరమీద చూసి ఆనందించండి.

పాటలు

పాట నెం. 1

రచన : పాడినవారు :

రాజశ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, జి. ఆనంద్

పల్లవి : రాముడంటే నేనే రంగడంటే నేనే
రాముడి ప్రాణం రంగడు
రంగడి లోకం రాముడు
ఇద్దరం ఒకటై బ్రతకాలంటూ
రాశాడు దేవుడు ఆ దేవుడు
రాముడే రంగడు రంగడే రాముడు

చరణం 1 : వుంటే కూడు తింటాం
లేకుంటే వూరుకుంటాం
పనీ పాటు గా చెయ్యం
పరులకు కీడు చేయ్యం
పదవుల మీద పైకం మీద ఆశలేదు
పగలు రేయీ స్నేహంకంటే ధ్యాసలేదు
ఉన్నది ఒకటే మైకం
అది వద్దంటుందీ లోకం

చరణం 2 : మనసిస్తే ప్రాణమిస్తాం-ఎదురిస్తే అంతుచూస్తాం
మనిషిని మనిషిగ చూస్తాం
మంచికి సలాము చేస్తాం
కలిమీ లేమీ తేడా లేవీ మాకు లేవు
కలలోనైనా చీకూ చింతా మాకు రావు
ఉన్నది ఒకటే మైకం
అది వద్దంటుందీ లోకం

పాటు నెం. 2

రచన : పాడినవారు :

ఆత్రేయ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

వాడు : ఓసి నీ అమ్మకడుపు బంగారం గానూ
నిమ్మకు నీరెత్తినట్టుంది నీ వయ్యారం చూస్తేను

ఆమె : ఓరి నీ అమ్మకడుపు బంగారంగానూ
ఏటికి పోటొచ్చినట్టుంది నీ యవ్వారం చూస్తేను

చరణం 1-వాడు : నీ కళ్ళల్లో వున్నది దేవతల కల్లు-అది
చూస్తేనే చాలు తూలుతుంది ఒళ్ళు

ఆమె : నీ గుండెల్లో వున్నది నే కోరుకున్న ఇల్లు-అది
నాదైనా నాడే నాకు తిరునాళ్ళు

వాడు : తాగుబోతు కోరుతాడు కల్లు సముద్రం

ఆమె : వాడు తాళిగడితే బతుకంతా గందరగోళం

చరణం 2-వాడు : ఏ మైకం వద్దు నువ్వు ఎంటు నుంటే ఎంత
మత్తైనా దిగుతుంది నువ్వు ఎళ్తే

ఆమె : ఎళ్తేనే తెలిసేది లేనిదేంటో ఎంటు
పడితేనే దొరికేది వున్నదేందో

వాడు : నేనెంతో మంచోణ్ణి తాగకుంటే

ఆమె : అంతకన్నా మంచోడివి తాకకుంటే

చరణం 3-వాడు : ఈ లోకంలో నువ్వొకతె ఆడదానివంటే, నే
పిచ్చోడినంటూ నవ్వుతారెందుకు

ఆమె : ఈ ప్రేమంత పిచ్చిదో వాళ్ళకేం తెలుసు-అది
తెలియాలి అంటే సూడమను నా మనసు

వాడు : పెద్దోళ్ళు వూరుకోరు ప్రేమించుకుంటే

ఆమె : పెద్దలుగ వసారు పెళ్ళి చేసుకుంటే

పాట నెం 3

రచన : పాడినవారు :

సి. నారాయణరెడ్డి పి. సుశీల, ఎస్. పి, బాలసుబ్రహ్మణ్యం,
జి. ఆనంద్

పల్లవి : పల్లెతల్లి కట్టుకుంది పట్టుచీర
ఈ పండగపూట - సంక్రాంతి పూట

అనుపల్లవి : నాగలినీ - కొడవలినీ
నన్నూ నిన్నూ అందరినీ
దీవించింది మనసారా - కరుణించింది కరువారా

చరణం 1 : వడిపిన చెమట నేలను కురిసింది
కురిసిన నేలను పసిడిగ మలచింది
చేసిన శ్రమ నేడు రాశిగ చేరింది
చేరిన ఆ రాశి సిరియై నిలిచింది
ముంగిళ్ళన్నీ ముద్ద బంతులై
గొబ్బిళ్ళన్ని కోటి కాంతులై
తల్లి మనసులో వెల్లి విరియగా
దీవించింది మనసారా - కరుణించింది కరువారా

చరణం 2 : హరిలో రంగహరి దరువులలోన
తెలుగు జానపది గలగల మ్రోగింది.
కోడిపుంజుల పందెంలోన
తెనుగు పౌరుషం కణకణలాడింది
సింగారించిన ఆలమందలు
చిందులు వేసే గంగిరెద్దులు
తల్లి కళ్ళల్లో కళకళలాడగ
దీవించింది మనసారా - కరుణించింది కరువారా

పాట నెం. 4

రచన : పాడినవారు :

జాలాది ఎల్. ఆర్. ఈశ్వరి

పల్లవి : మా వూళ్ళో ఒక చెరువుందీ
ఆ చెరువుకు రేవుందీ
రేవుకు తిన్నంగా
రేకులు విరిసిన కలువుంది
కలువనిండా తేనుంది - చెరువునిండా నీరుంది

చరణం 1 : చెరువుకు దూరంగా - చిగుళ్ళ
మావిడి పుంతుంది -
పుంతల వెనకాలే - వలపుల
పింతల చోటుంది
ఆ రంగుల వలపులు రంగరించుకొని
బంగారపు బొమ్మంది
బుగ్గల నిగ్గులు మొగ్గలు తొడిగి
నిగ్గుతేరి నిలుచుంది
అయినా - ఏదో తీరని దాహం వుంది ॥మా॥

చరణం 2 : తొలకరి సినుకడితే - చలిగిలి
మెలికలు పెడుతుంటే
తడిపొడి వొళ్ళంతా తడబడి
చిందులు వేస్తుంటే
నా యెచ్చని గుండెల ముచ్చట తీరక
ఎన్నాళ్ళని సచ్చేది
సచ్చినోడు నేను మెచ్చినోడు
రాకుంటే ఎమయ్యేది
అందుకే ఏదో తీరని దాహం వుంది ॥మా॥

నటీనటులు :

కృష్ణంరాజు, శ్రీధర్, రావు గోపాలరావు, శరత్ బాబు, యం. రంగారావు, సారధి గరగ, అర్జా జనార్ధనరావు, కాశీనాథ్ తాతా చంద్రకళ, ప్రభ, సంగీత, నిర్మల, అనిత, స్వర్ణ, జయవాణి, మరియు హలం, మొదలగువారు.

★

పంపిణీదారులు :

ఆంధ్ర : తారకరామ ఫిలింస్